
# శాస్త్రప్రకారం




ఒక సెలవురోజు మధ్యాహ్నం పేపరు చదవటంలో నిమగ్నులయిన మావారితో "మనకో ఇల్లు ఉండా లండీ" అన్నాను. అసలు వారు నేను ఏం చెప్పినా వినిపించుకునే అంతస్థుకు దిగరు సాధారణంగా. కాని అప్పుడు మాత్రం తలపైకెత్తకుండానే, "కారుందిగా తీసికెళ్ళు" అన్నారు. గోకులష్టమికి షేకుమియాకు జత పెట్టినట్టు ఉంది వారి సమాధానం. మా యింట్లో ఒక ముసలి చౌకీదారుండేవాడు. వాడికి సరిగా చెవులు వినబడేవిగావు. ఎందుకన్నా పిలవనీ. గబాగబా వెళ్లి గరాజు తలుపులు తెరచేవాడు. అట్లా నేను ఇల్లు కావాలంటే, కారు తీసికెళ్ళి కొనుక్కో-రాదా అన్నంత చులకనగా అనేశారు. "మనం ఇల్లు కట్టుకోవాలండీ!" అన్నాను కాస్త విని పించుకోండి అని స్ఫురించేట్టు.



# వాత్సల్య

చందగిరి శెంచెరాదేవి

నిజంగా వారితో కొన్నిసార్లు బలే చికాకు పుడుతుంది. ఫైళ్ల కట్టల మీద సంతకాలు చేయటంతో సరి పోతుండె జీవితమంతా! మంచీ చెడ్డ ఏమీ లేదాయె! ఆ వెధవ న్యూసు పేపరు కూడా All India report లో చదివినట్లు ఎడిటరు ఫలానా దగ్గర నుండి printed and published దాకా చదవటంకాదు, స్టడీ చేస్తారు దొరికిన కాస్త టైములో పెస్టు పెట్టేంత ధైర్యం నాకులేదుకాని పెడితే మాత్రం ఏ పేజీలో ఏ కాలంలో ఏం న్యూసుందో టకీమని చెప్పగలరు. ఒక్కొక్కసారి ఆ పేపరు చేతి లోంచి లాక్కో బుద్ధిపుడుతుంది.



"ఆ! ఏమిటన్నావు?" అన్నారు కాస్త ఆ పేపరులోంచి తెమిలి.

"మనం ఇల్లు కట్టుకోటమో కొనుక్కోటమో చేయాలి" అన్నాను కచ్చితంగా నాన్చి చెపితే లాభంలేదనుకొని. నా మాట విని పేపరు కిందపడేసి గట్టిగా నవ్వారు నా తెలివితక్కువ అంతా సూటిగా గుచ్చుకునేట్టు. నేను తెల్లపోయి "ఏం అట్లా నవ్వుతారూ!" అన్నాను.

"చూడూ ఇల్లున్నవాళ్ళకు ఒకటే యిల్లు. ఇల్లు లేనివాళ్ళకు బోలెడు" అన్నారు.

"నవ్వులాటలు కాదండీ! నిజంగా మనది అంటూ ఒక యిల్లు ఉండాలి." అన్నాను కాస్త సీరియసుగా.

"సరె! ఈ అంటువ్యాధి నీకు కూడా వచ్చింది! చచ్చామన్నమాటే! నీనుంచి నాకు నా నుంచి పిల్లలకు అందరికీ పాకి పోతుంది ఇహ!" అన్నారు.

ఇల్లు కట్టుకోటం అంటువ్యాధి. అనటం నిజంగా అర్థంకాక "ఏమిటండీ మీరు మరీను! మన బంధువులు స్నేహితులు అంతా కట్టుకుంటున్నారు........" అని అంటుంటే "తెలుసోయ్! తెలుసు! వినాయకుని బొడ్లో వేలుపెట్టిన సామెతగా వీరంతా ఇల్లు కట్టు కోటంలో శానా మజావుంది. మీరుకూడా చేయండి ఆపని అంటారు. హాయిగా బ్రతుకుతుంటే చూళ్ళేక ఇచ్చే సలహా అది! వాళ్ళకేం! దిగుదిగు గోతిలోకి అని దింపేసి తమాషా చూస్తారు. ఏదో ఇట్లా ప్రశాంతంగా గడవ నిద్దూ!" అన్నారు. "నన్ను నా పూల నెడబాప కున్న నంతె చాలు" నన్న పోజులో.

ఇట్లా మొదలయిన మా చర్చ.... చర్చేమిటి, నా తలకాయి—మహజరు— రంగులు మారి చివరకు ఒక కోఆపరేటివు సొసయిటీలో మెంబరు కావటం జరిగింది. రూల్సు ప్రకారం waiting list లో ఓ యేడాది పడిఉన్న తరువాత ఒక శుభముహూర్తాన మరోస్థలం ప్రసాదించారు సొసయిటీవారు. స్థలం దొరికిందన్నవార్త వినగానే కట్టబొయ్యే యిల్లు ఇంటిముందర తోట, ఇంటివెనక కిచెన్ గార్డెన్ అన్నీ ఊహాపథంలో విహరించాయి. ఒకరోజు సాయంకాలం ఎంతో ఉత్సాహంగా స్థలం చూడటానికిబయలుదేరాము. "ఇదుగో ఇదే మనస్థలం" అని చూపించారు ఓ చింతచెట్టుకింద ఉన్న ఎనిమిదివందల గజాల స్థలం. అదిచూసి నా ప్రాణం ఎగిరిపోయింది. అది చెరువో కుంటో తెలియలేదు. గేదెలు జలక్రీడలు సలుపుతున్న ఆ మురికికుంట ఎన్ని గజాల లోతుందో తెలుసుకోటం కష్టం అనిపించింది. మురికి వాసనతో తలతిరిగి పోయింది.

"ఇదా మన స్థలం! ఇచ్చేవాళ్లిచ్చినా మీరెట్లా పుచ్చుకున్నారండీ" అన్నాను.

"అంతేమరి! రూల్సు ప్రకారం వచ్చింది" అన్నారు. నేనంటే ఎదురు చెప్పలేక ఊరుకున్నా కాని "ఆదేమి టబ్బాయి! ఈ మురికి గుంట నీకివ్వాలని వాళ్ల రూల్సులో ఉందా?" అని అడిగారు మా పక్కింటి అత్తయ్యగారు. "నీకు తెలియదులే పిన్నీ. రూల్సు ప్రకారం ఇచ్చారు! వద్దంటే తిరిగి పుచ్చుకుంటారు. కాని ఇప్పట్లో మనకు స్థలం దొరకదు" అన్నారు. "తీసుకుంటే ఈ మురికి కుంట తీసుకోవాలి. లేకపోతే లేదు. అంతేనా వాళ్ల రూల్సు" అన్నదామె ఇంకా విపులంగా తెలుసుకుంటూ. "ఆ! ఆ! అంతే!" అన్నారు వారు.

అసలు వెయిటింగు లీస్టులో ఉన్న ప్రతివాళ్లకూ ఆ మురికి గుంట అంటగట్టటం, డబ్బు వసూలు చేసికోటమూ, ఆ తరువాత మంచిస్థలం దొరికినప్పుడు మార్చుకోటము జరుగుతుందట! ఆ కుంట ఇప్పటికి ఎన్ని చేతులలో మారి మా పాలిట పడ్డది. అదే ఆశలో మరో రెండేళ్లు వేచిఉన్నా ఇంకోస్థలం దొరక్కపోవటం మూలానా ఆ చెరువులో నీళ్లు కాళీ చేయించి ఇల్లు కట్టుకోడానికి సిద్ధపడ్డాము.

పునాదులు వేసేప్పుడు—పంపలేదు కాని—మ్యూజియంలో పెట్టుకోదగిన



"హీరోగారూ మీరు ఈ కొండ చివర్నుంచి దూకాలి."
"బాబోయ్ ఇక్కణ్ణుంచా, నా వల్లగాదు కాళ్ళూ చేతులు ఇరగవటండీ?"
"ఫరవాలేదు. ఈ పిక్చేర్‌లో ఇది మీ ఆఖరి సీనేగా!"

---

ఇక్ష్వాకుల కాలం నాటి గాజుపెంకులు గవ్వలు వస్తాయి కాని గట్టిభూమి రాదే! మా తవ్వటంచూసి "ఏం! నీళ్లు పడలేదా! పాపం! ఇన్నిచోట్ల తవ్వుతున్నా రేం!" అని సానుభూతి చూపేవాళ్లు. నీళ్లుపడక నాలుగుచోట్ల బావికోసం తవ్వుతున్నా మనుకునే వారు బాటసారులంతా!

ఈ గొడవంతా ఏమీ తెలుసుకోక ముందే మా వారికి ట్రాన్సుఫరయింది. పయిగా వెళ్లిపోయారు. చేసుకున్నంత అనుభవించమని: అయినా

ఉత్తరాల ద్వారా పునాదుల కోసం గోతులెట్లా తవ్వించింది ఎట్లా పూడిపించింది సవిస్తరంగా తెలియ చేసుకుంటే. "తీయించే గోతులేవో కొన్ని రూల్సు ప్రకారం తీయించు. అయినా నీవు కట్టించేవి గోతులా? ఇల్లా?" అని ధర్మ సందేహం వెలిబుచ్చారు పరధ్యానం చిత్తగించే మా వారు. అయినా అన గూడదు కాని వీళ్లకు పరధ్యానం పరాకు 99 పాళ్లు. ప్రపంచ జ్ఞానం ఒకపాలు. మనలో మాటలెండి. వీళ్లకు చాతనయినవి రెండే. ఒకటి కంటెమ్టు (contempt) రెండోది చచ్చిందాకా ఉరితీయటం!

సరే ఎట్లాగో అవస్థలు పడి పునాదులు నింపేసరికి తాతలు దిగొచ్చారు. అదంతా ఒక భాగోతం. పొద్దున్నే లేచి పని ముగించుకొని ప్లాటు దగ్గరకు వెడితే ఒక్క పనివాడూ రాడు. వచ్చిన వాళ్లపని వైనం తాబేలు నడకే. డబ్బియ్యకపోతే రారు. డబ్బిస్తే ఎగ్గొట్టేస్తారు. నిజంగా నానాగడ్డి తింటే తప్ప ఇల్లు తయారు కాదన్న నగ్నసత్యం తెలిసొచ్చింది. రామాయణంలో పిడకల వేటలాగా ఒకరోజు నా స్నేహితురాండ్రంతా పార్టీ ఇవ్వమని గోల! ఎందుకర్రా అంటే "నా కుద్యోగం దొరికిందని చారుమినారు దగ్గర అంతా చెప్పుకుంటున్నారు" అంటారు. ఇహ చూడండి తమాషా ఎట్లావుందో!

సరే అదట్లా వుండగా సిమెంటు అసలే లేదని గోల పుట్టింది. పానుగంటి వారన్నట్టు కలరా వాంతుల్లాగా నిమిషానికో యిల్లు తయారవుతుంటే సిమెంటు కరువుకాక ఏమవుతుంది! వారికి తెలియకుండా ఉండే పద్ధతిలో అయితే బ్లాకులో ఇప్పిస్తానన్నాడు మాకు తెలిసినాయన. సరేనని ఓ వంద సంచులు తెప్పించుకొన్నాను. సెజ్జాలకు మెట్లకు పనికొస్తుందని.

ఇంతలో ఏవో సెలవులొచ్చి మావారు ఇంటికొచ్చారు. మురిసి కుంట మారిపోయి ఇంటిపునాదులు నింపి బేసుమెంటు దాకా రావటానికి ఎంతెంత శ్రమపడ్డదీ అంతా చెప్పుకొని తీసికెళ్లి చూపించాను. చాల సంబరపడి నా ప్రజ్ఞావిశేషాన్ని మెచ్చుకున్నారు. అదీ రూల్సు ప్రకారమే లెండి బాగాపనిచేసిన సబార్డినేట్సును ప్రోత్సహించటానికి మెచ్చుకున్నట్టు.

మరునాడు సాయంకాలం వెళ్లేసరికి మా మేస్త్రీ గాబరా పడుతూ "అమ్మా అంతా 'యాష యాష' " అన్నాడు సిమెంటు చూపిస్తూ. నా వెంటవున్న మా పిన్ని, "ఏమిటరా నీ బూడిద! తెలుగులో ఏడవరాదూ!" అన్నది. "అదే నమ్మా: బూడిదేనమ్మా—బూడిద: కాని నాది మాత్రం కాదు!" అన్నాడు. మా వారు నవ్వుతూ, "ఆ! ఎవరిదయితే నేం! సంచిలో సిమెంటు బూడిదన్న


మాట:" అన్నారు. నాకు పైప్రాణాలు పైన ఎగిరిపొయ్యాయి. బోలెడు రూపాయలు బూడిద పాలయినందుకు! నల్లబడ్డ నా మొహం చూచి, "బ్లాకు సిమెంటా?" అని సూటిగా గీశారు మావారు. బోనులో నిలబడ్డ సాక్షిలాగా తప్పుకోలేక అవునన్నాను ఏమంటారు! యింటికి తిరిగి వస్తుంటే "ప్లాను శాంక్షను అయిందా?" అని అడిగారు. "ఇవ్వాళో రేపో వస్తుంది" అన్నాను. యింటికొచ్చేసరికి మునిసిపాలిటీ నుండి ప్లానువచ్చి ఉంది. ఏం లాభం! ప్లాను నిండా ఎర్రగీతలే! అది చూసి "ఇల్లు ఇటు జరిపి కట్టాలట" అన్నారు. "ఇప్పుడా అన్నాను కుంగిపోతూ. బోలెడు పునాదులు తీసి నింపాక ఇప్పుడు జరపటమేమిటి?" అన్నది మా పిన్ని.

"అంతా రూల్సు అండీ రూల్సు!" అని ప్లాను నా మీదా పడేసి వెళ్లారువారు.

రూల్సు! రూల్సు! ఇంట్లో వాళ్లకు రూల్సు — బయటి వాళ్లకు రూల్సు చస్తున్నాం ఈ రూల్సుతోటి!" అన్న నా మాటలు వినిపించుకోకుండా.

అడుగులోనే హంసపాదు! అయ్యవార్లంగారు ఏం చేస్తున్నారు అంటే చేసిన తప్పులు దిద్దు కుంటున్నారు. అన్నట్టు అయింది నా పని.

రూల్సు ప్రకారం ఇల్లు కట్టించుకోలేని నాకు. ★



"నేను ఒకసారి ఒక సన్యాసిని చూశా. ఆయ నన్నాడుగదా "మేము ఇప్పు డిక్కడుంటాము, ఇంకా నేపటికి హిమాలయాల్లో వుంటాము" (నే నమ్మలా.) ఆయ నేంచేశాడంటే జోలెలోది ఇంత భస్మం తీసి చెట్టు ఆకులోవేసి కమండలంలోనుంచి ఇన్ని నీళ్లువేసి రంగరించి "జై బదరీనాథ్" అని అది నాకేసి ఎగిరిపోయాడు. అయ్యో దొరికిన ఛాన్సు పోగొట్టుకున్నానే అని క్రిందకు చూద్దానుగదా ఆయన నాకేసిన ఆకు కనుపించింది. చట్‌ని అది తీసి నాకేశా. ఇక చూడండి పై కెగర్నూ క్రిందపడనూ, పైకెగర్నూ క్రిందపడనూ."

"అదేం? ఆయన ఎగిరిపోయాడుగా, నీవు ఎగిరి క్రిందెందుకు పడుతున్నా?"

"అలా అడగండి చెప్తా! ఆయన ఆకులోనిది నాకబోయేప్పుడు పోవలసిన స్థలంపేరు చెప్పాడు. నేనేమో దొరికిందే చాలని ఏ పేరూ చెప్పకుండా నాకేస్తిని.''